మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 30 - అక్టోబర్ - 2024 : పేజీలు 8


## పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దు



రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ

**పెనుకొండ అక్టోబర్ 29 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణాభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేద్దామని, పన్నుల బకాయి వసూళ్లలో రాజీపడొద్దని మున్సిపల్ అధికారులకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ స్పష్టంచేశారు. పెనుకొండలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్య మిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో శ్రీకృష్ణదేవరాయల, బాబయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు

మిగతా 3లో

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి



- జిల్లాకు అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి
- అనంతపురం ఎంపీ,దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ
- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలి..లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, అక్టోబర్ 29 మనం న్యూస్ ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు,దిశచైర్మన్అంబికా లక్ష్మీనారాయణ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో మంగళ వారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపీ, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణల అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల కలయికతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలుఅమలు చేయడం జరుగుతోంద న్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదు కావడంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వస్తున్న నిధులు సకాలంలో ఖర్చు చేయాలన్నారు. రాష్ట్రం, కేంద్రంల నుంచి జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వాటిని ఖర్చు పెట్టకపోతే అది అధికారుల తప్పు అవుతుందన్నారు.గడువులోపు ఖర్చు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలనుతప్పనిసరిగాపూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఏవైనా లోటుపాట్లు ఉంటే తమకు తెలియజేయాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలపై జిల్లా స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో కూడా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించే ఉద్యాన పంటలను ఇతర ప్రాంతాలకు తరలించి వారు మరింత లాభాలు పొందేందుకు కిసాన్ రైలు నడపాలని రైల్వే శాఖ జనరల్ మేనేజర్ ని కోరడం జరిగిందన్నారు.జిల్లా నుంచి మళ్లీ కిసాన్ రైలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జలశక్తి అభయాన్ కింద గుత్తి కోటలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ప్లాస్టిక్ రహిత జోన్లుగా సూచిక బోర్డులను

మిగతా 2లో





## నాసిరకం ఎరువులు, మందులతో రైతన్నల ఇక్కట్లు

- తీరు మారనిదుకాణాల నిర్వాహకులు
- ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవడం వెనుక అంతర్యం ఏమి...?
- యదేచ్ఛగా నాసిరకం ఎరువులు,మందుల విక్రయాలు
- మామూళ్ల మత్తులో జోగుతున్న వ్యవసాయ అధికారులు

**బెలుగుప్ప అక్టోబర్ 29 మనంన్యూస్ :** దేశానికి వెన్నెముక రైతన్న అని అంటారు అందరూ. కానీ ఆ రైతన్న నే మోసం చేస్తుంటేఅతని బాధ ఎవరితో చెప్పుకోవాలి. నాసిరకం ఎరువులు మందులతో రైతన్నల ఇక్కట్లు అంతా ఇంతా కావు. విత్తనం వేయాలంటే రైతన్నలకు భయం నాసి రకం మందులతో పంటలు పండుతాయో లేదో నని, మందులు పిచికారి చేయాలంటే రైతన్నలకు భయం పురుగులు చస్తా యో లేదో నని, మండలంలో అత్యధిక శాతం నల్లరేగడి నేలలు ఉన్నాయి. ఈసారి పప్పు సెనగ పంట వేయడానికి సరైన సమయంలో వర్షాలు కురిసాయి. పంటలు సాగు చేయడానికి వేస్తున్న ఎరువులు నాసిరకంగా ఉన్నాయని రైతన్నలు

మిగతా 2లో

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



- పోలీసుల కష్టాలు..ప్రతి పౌరుడు తెలుసుకోవాలి
- జిల్లా ఎస్పీవి.రత్న
- విద్యార్థులను ఆకట్టుకున్న మాప్ ఆపరేషన్ ప్రదర్శన,షిఫాన్ డాగ్స్ దృశ్యాలు

పోలీస్ వెనుక ఉన్న కష్టాలు ప్రతి పౌరుడు తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతి ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాఠశాల, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, ప్రముఖులు తరలివచ్చారు. ఓపెన్ హౌస్ లోని ఆయుధాల గురించి విద్యార్థులకు జిల్లా ఎస్పీ స్వయంగా అవగాహన కల్పించారు. క్లిష్ట సమయాల్లో ఏ ఆయుధాన్ని ఏ విధంగా వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి తెలిపారు.

**పుట్టపర్తి అక్టోబర్ 29 మనం న్యూస్ :** ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ పనితీరు గురించి, పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల, పాఠశాల విద్యార్దిని, విద్యార్దులు తెలుసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరులైన పోలీస్ త్యాగాలను మనమందరం గుర్తుంచుకోవాల న్నారు.ప్రదర్శనకార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ కి షిఫాన్ డాగ్స్ గౌరవ వందనం చేసి పూల బొకేలు అందజేశాయి.

**ఆకట్టుకున్న ప్రదర్శనలు :** ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా డాగ్ స్క్వాడ్ ప్రదర్శించిన దృశ్యాలు అక్కడికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులును ఆకట్టుకున్నాయి. హత్యలు, ఆత్మహత్యలు వంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితుల ఆనవాళ్లను ఏ విధంగా పసిగడతాయో వంటి దృశ్యాలను వాటి శిక్షకులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ముఖ్యంగా తారా, డైన డాగ్స్ ఐరన్ రింగ్ లో జంపింగ్ చేస్తూ వెళ్లిన దృశ్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

**వీఐపీల భద్రత పై నాటిక రూపంలో ప్రదర్శన :** వీఐపీలకు ఇచ్చే భద్రతలో పోలీసులు

మిగతా 2లో

## విద్యార్థులు చేసే పరిశోధన ఫలితాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి

- బెస్ట్ యూనివర్సిటీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ క్రింద కార్యక్రమాల అమలపై విద్యార్థుల పాత్రపై సమావేశం
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**గోరంట్ల, అక్టోబర్ 29 మనం న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 విజన్ క్రింద రానున్న ఐదేళ్లలోవివిధ రంగాలలో జిల్లా 15శాతం మించి స్థూల ఉత్పాదన సాధన లక్ష్యాంగా జిల్లావిజన్డాక్యుమెంట్నుసిద్ధం చేయడానికి కార్యచరణ ప్రణాళికలు అమలు చేయుచు న్నాముజిల్లాకలెక్టర్టీఎస్చేతన్ పేర్కొన్నారు. మంగళవారం గోరంట్ల మండలంలోని బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వ విద్యాలయం నందు ఆడిటోరియం నందు స్వర్ణాంధ్ర

మిగతా 3లో

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

ఏర్పాటు చేయాలన్నారు.అక్కడ జలశక్తి అభియాన్ పథకం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో పాడి రైతులకు మేలు కల్పించే పశువుల పాకలపై వీలైనంత ఎక్కువ దరఖాస్తులు తీసుకోవాలన్నారు.వాటిని కేంద్రం నుంచి మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. సిరికల్చర్ షెడ్స్, ఉపాధి హామీ ద్వారా చేపట్టే ఉత్తర్వులు తన వద్ద ఉన్నాయన్నారు.షెడ్స్ అవసరమున్న రైతులకు సిరికల్చర్ షెడ్స్ నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం, గుంతకల్, తదితర పట్టణాలలో ఆసుపత్రులు ఉన్నాయని, అక్కడ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే ఔత్సాహికులను గుర్తించి షాపులు కేటాయించాలన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి ఎంపీ నిధులతో విశ్రాంతిభవన ఏర్పాటుపై ప్రతిపాదనలు ఇదివరకే కోరడం జరిగిందన్నారు.వాటిని త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో గృహనిర్మాణాలకు సంబంధించి పీఎంఏవై కింద 75,967 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 35 వేల వరకు మాత్రమే గృహాలు పూర్తయ్యాయన్నారు. లక్ష్యానికి అనుగుణంగా పిల్ల నిర్మాణం జరగడంలేదని, వాటిని ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో గృహ నిర్మాణాలను నిర్మించేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లు పనులు చేయకుంటే వారి స్థానంలో కొత్తవారినైనా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడంపై అద్దెకున్న గృహస్తులు ఆసక్తి చూపుతున్నప్పటికీ ఆ గృహ యజమానులు ఒప్పుకోవడం లేదన్నారు. ప్రత్యేకించి ఆగృహ యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారితో ఎంఓయూ కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా జిల్లాలో ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని ఎంపీ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లక్ష్యాల మేరకు అమలు చేసేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకుని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఆయా పథకాల అమలులో స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యక్రమాలను రూపొందించుకొని పూరి స్థాయిలో లక్ష్యాలను చేరుకునేందుకు, అర్హత కలిగిన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై జిల్లా అధికారులు తమ శాఖలోని క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షలు చేయడమే కాకుండా, ఆ పథకాల పట్ల వారికి అవగాహన కల్పించడంతోపాటు అందుకు సంబంధించిన పోస్టర్లను కూడా తయారు చేయాలన్నారు. జిల్లా శిక్షణ కేంద్రంలో రైతులకు నిర్వహిస్తున్న శిక్షణల పట్ల అసిస్టెంట్ కలెక్టర్ సమీక్షించడం జరుగుతుందన్నారు. ఆ కేంద్రాల్లో రైతులకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతోందా, శిక్షణలో నాణ్యత ఎలా ఉందో తదితర అంశాలను ఆమె సమీక్షిస్తా రన్నారు. శిక్షణకు సంబంధించి ఏ మేరకు నిధులు అవసరమో తెలపాలని, అదే సమయంలో ఇదివరకే మంజూరైన నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలవల్ల పంట నష్టం కలిగిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కేంద్ర కరువు బృందాలు జిల్లాకు రావడం జరుగుతుందని, వారు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందిస్తారన్నారు. ఇందుకోసం వ్యవసాయ, అనుబంధ శాఖలకు చెందిన అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేపట్టి నష్టపోయిన రైతుల వివరాలను సవివరంగా తీసుకోవాలని సూచించారు. ఆ రైతులకు బ్యాంక్ ఖాతాలు, ఆధార్ తో లింక్ అయ్యేలా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.రైతుల కోణంలో అధికారులు ఆలోచించి వారికి జరిగిన నష్టానికి సముచిత రీతిలో పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ అంశాల్లో అవకతవకలకు పాల్పడే లేదా ఏదైనా అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు వారి శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను ఎప్ప టికప్పుడు సమాచార శాఖ అధికారులకు తెలియ జేయాలని, తద్వారా ఆ వివరాలను వారు పాత్రికేయులకు అందించి విస్తృత ప్రచారం అందించేందుకు వీలుంటుందన్నారు. జిల్లాలో రైతుల పండిస్తున్న పంటలు రైల్వే శాఖ ద్వారా ఇతర ప్రాంతాలకు పంపించేందుకు, ఉద్యాన పంటల ద్వారా ఆ పంటలు పండిస్తున్న రైతుల తలసరి ఆదాయం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలు ఉన్న ప్రదేశాల్లో నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఆ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం జరగకుండా నిషేధం విధించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నడిమి వంక, మరువ వంక, తడకలేరు, పండమేరు ప్రాంతాల్లో వివిధ రకాల నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఈ వంకలను జల శక్తి అభియాన్ పథకంలో చేర్చి పనులు చేపట్టాలన్నారు. పనులకు చెందిన సోషల్ ఆడిట్ నిర్వహణ సమయంలో డ్వామా, ప్రాజెక్ట్ డైరెక్టర్ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. వాటర్ షెడ్ పనుల్లో అవకతవకలు జరగకుండా జియో ట్యాగింగ్, సోషల్ ఆడిట్, క్వాలిటీ చెక్ తప్పనిసరిగా చేయించాలన్నారు. వాగులు, వంకల ఆక్రమణపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం రెవెన్యూ, సర్వే, మైనర్ ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖల ద్వారా జాయింట్ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. కౌషెడ్స్ మంజూరులో నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆ లక్ష్యాన్ని ఈ ఏడాది డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఆస్పత్రులకు లక్ష్య, మస్కాన్ల సర్టిఫికెట్లు వచ్చేలా డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ ఏడాదికి సరిపడే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులు పూర్తికి నిధులు అవసరముందని, అలాగే ట్రామా కేర్ సెంటర్ ని కూడా మంజూరు చేయించేలా చొరవచూపాలని జిల్లా కలెక్టర్ ఎంపీకి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వివిధ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు పనివేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. అలా లేని పక్షంలో డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లపై తాను చర్యలు తీసుకుంటానన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు 30 వేల రూపాయల రుణ సహాయం అందించేందుకై మెప్మా, డిఆర్డిఏ పీడీలు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను తనకు అందజేయాలని హౌసింగ్ పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సూర్య ఘర్ పథకం పట్టణ ప్రాంతాల్లో సైతం అమలయ్యేలా ఆ ప్రాంత మున్సిపల్ కమిషనర్లను సమన్వయం చేసుకొని ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. జన ఔషధి కేంద్ర ఏర్పాటుపై ఎంపీ అడిగిన సమాచారంపై పొంతన లేని సమాధానాన్ని తెలిపిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ, పార్లమెంటుకే తప్పుడు సమాచారం అందించిన నేపథ్యంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ నుంచి వివరణ కోరాలని సిపిఓను ఆదేశించారు.అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి... జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వేరుశనగ, వరి పంటలకు నష్టం జరిగిందన్నారు.పశువులు మృతి చెంది పాడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కనుక రైతులు అందరినీ ఆదుకోవాలన్నారు. ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకున్న వారికి, అందరికీ నష్టపరిహారం అందిస్తున్నారా అనేది వ్యవసాయ అధికారులు తెలపాలన్నారు. గత ప్రభుత్వంలో జిల్లా నుంచి కిసాన్ రైలు తీసుకురావడం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు కిసాన్ రైలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, అతిసారం, డయేరియా వ్యాధులు వస్తున్నాయని, వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలనేది అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించాలి : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి.ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో పంటల సాగు తగ్గుతోందన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల రైతులకు తెలియడం లేదన్నారు. కనుక అవగాహన కల్పించాలన్నారు. వర్షాల వల్లపంటనష్టంచెందిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఉద్యాన పథకాలపై సమావేశాలను నిర్వహించి రైతులకు తెలియజేయాలన్నారు. నగరంలోని నడిమి వంక, మరువ వంక ఆక్రమణలను తొలగించాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడాలన్నారు.నగర పాలక సంస్థ మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో ఉన్న నడిమి వంక, మరువ వంకలలో వర్షాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందికి ఆస్కారం లేకుండా శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఆయా వంకల విస్తీర్ణతపై సర్వే చేసి రజాక్ నగర్, ఇతర ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించాలన్నారు. సర్వజన ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. విస్తరణ పనులు పూర్తి చేయాలన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్లను నియమించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డ్వామా పిడి సలీం భాష, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ అరుణకుమారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, రెడ్స్ సంస్థ భానుజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిపిలు, జడ్పీటీసిలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం




విధులలో భాగంగా అనుకోని సంఘటన జరిగినప్పుడు వీఐపీలను రక్షించే సమయంలో పోలీసులు ప్రాణ త్యాగం చేసి అమరులైన దృశ్యాలను ఏఆర్ ఆర్ ఐ మహేష్ తన సిబ్బంది చేత చేయించిన నాటిక ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. సమాజంలో అల్లర్లు, గొడవలు చెలరేగినప్పుడు వాటిని సద్దుమణిగించే తరుణంలో పోలీసులు ఎటువంటి చర్యలు చేపడతారు. అందులో గుంపులను చెదరగొట్టడానికి వారిపై ప్రయోగించే టియర్ గ్యాస్ ప్రయో గించడం, లాటి చార్జ్ చేయడం, అప్పటికి అల్లర్లు కంట్రోల్ కాకపోతే ఫైరింగ్ చేయడానికి ఎస్పీ ఆదేశాల మేరకు ఫైరింగ్ చేయడం వంటి విషయాలను ప్రదర్శన రూపంలో పోలీస్ సిబ్బంది చక్కగా చూపారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఎలా మోసపోతారన్న విష యాలపై సైబర్ క్రైమ్ సీఐ తిమ్మారెడ్డి స్క్రీన్ పై ప్రదర్శన రూపంలో విద్యా ర్థులకు చూపించారు. అదేవిధంగా పోలీసుల పాత్రలపై విద్యార్థినిలకు కొడిగినహళ్లి ఏపీ రెసిడెన్షియల్ మాజీ ప్రిన్సిపాల్ వాసుదేవ రెడ్డి అమరులైన పోలీస్ త్యాగాల గురించి తెలియజేశారు.ఈ ప్రదర్శనలో 22 రైఫిల్ ,410 మస్కెట్ ,303 రైఫిల్ ,303జిఎఫ్ రైఫిల్, .303ఎల్ఎమ్జి , 762 ఎం.ఎం బార్, 762 ఎం.ఎంఎస్ఎల్ఆర్ , 762 ఎల్ఎమ్జి , 5.56 ఎం.ఎం ఇన్సాస్ రైఫిల్, ఏ.కె 47, 9 ఎం.ఎం.కార్బైన్ , 9 ఎం.ఎం పిస్టోల్ , 9 ఎం.ఎం గ్లాక్ పిస్టోల్, .380 రివాల్వర్ , 12 బోర్ పంప్ యాక్షన్ గన్ , 51 ఎం.ఎం మోటారు, యు.బి.జి.ఎల్, 38 ఎమ్ ఎమ్ మల్టీ సెల్ లాంచర్, .303 రైట్ గన్, 1.5 పెడరల్ గ్యాస్ గన్, వి. ఎల్ పిస్టోల్, ట్రాంచెన్ పిస్టోల్, టియర్ స్మోక్ సెల్స్, టియర్ స్మోక్ గ్రానైడ్, ఫైబర్ లాఠీ, గ్రైనేడ్, ప్లాస్టిక్ పెల్లెట్, స్టోన్ గార్డు, హెల్మెట్ , బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ , డే విజన్ బైనాక్యులర్ , బాంబు డిటెక్టర్ , స్పీడ్ గన్ మెషిన్, ట్రాఫిక్ సిగ్నల్ సైన్ బోర్డ్స్, స్పీడ్ లేజర్ గన్, నాయిస్ పోల్యూషన్ మెషిన్, ఎసి హెల్మెట్, డ్రంకెన్ డ్రైవ్ బ్రీత్ ఎనలైజర్ మెషిన్, బ్యాటెన్ లైట్, కార్ వీల్ లాక్, రేడియం జాకెట్, బాడీవోన్ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్, డ్రోన్ కెమెరాలు, వజ్ర వాహనం, పాల్కన్ ,బాంబ్ సూట్, డాగ్ స్క్వాడ్ బృందాలను తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ ఆర్మ్ శ్రీనివాసులు , పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్,డిఎస్పీ జెడ్ విజయ్ కుమార్, ఎస్బిసిఐబాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ ఐలు, వలి, మహేష్, రవికుమార్, సిఐలు తిమ్మారెడ్డి , సునీత సురేష్,ఎస్బి ఎస్ ఐప్రదీప్కుమార్,ఆర్ఎస్ఐలువీరన్న,ప్రదీప్సింగ్, వెంకటేశ్వర్లు, పుట్టపర్తి ప్రముఖులు, ఉపాధ్యాయులు పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.



# నాసిరకం ఎరువులు, మందులతో రైతన్నల ఇక్కట్లు

మొదటిపేజీ తరువాయి...

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పైరు పై మందులు పిచికారి చేయాలంటే అవి కూడా నాసిరకంగా ఉన్నాయని రైతులు వాపోతున్నారు. కొంతమంది దుకాణదారులు ఉరవకొండను కేంద్రంగా చేసుకొని తక్కువ ధరకు దొరికే మందులను ఎక్కువ ధరలకు నాసిరకమై నవి అమ్ముతు న్నారని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా బెలుగుప్ప మండలం లో కూడా కొంతమంది దుకాణాల యజమానులు అధిక ధరలతో మందులను విక్రయిస్తు న్నారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. ప్రతి సంవత్సరం నాసిరకం ఎరువులు మందులతో పంటలు దిగుబడులు కూడా రావడం లేదని వారు ఆవేదనవ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయ అధికారులు మామూలు మత్తులో జోగుతు న్నారన్న విమర్శలు కూడా వస్తున్నాయి. ఇప్పటికైనా ఇందుకు సంబ ంధించిన జిల్లా అధికారులు స్పందించి నాసి రకమైన ఎరువులు, మందులు విక్రయిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

# విద్యార్థులు చేసే పరిశోధన ఫలితాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి



2047 విజన్ క్రింద కార్యక్రమాల అమలపై విద్యార్థుల పాత్ర పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు స్వర్ణ ఆంధ్ర 2047 దృష్టితో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయుచున్నాము విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేయడంలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఒక స్థిరమైన మరియు సమగ్రమైన పద్ధతిలో సమగ్ర అభివృద్ధిని సృష్టించే దృక్పథం.మేముమీవిద్యాసంస్థను మెరుగైన పరిశోధనలోని మగ్నం చేయాలనుకుంటున్నాము మరియు ఊహించిన విధంగా దృష్టిని సాధించడంలో సహకారం అందించాల నుకుంటున్నాము. వ్యవసాయం, ఉద్యానవనం, పారిశ్రామిక పెట్టుబడులు, పర్యాటకం బెంగళూరుకు సమీపంలో ఉండటం వల్ల జిల్లాకు అపారమైన సామర్థ్యం ఉందని మీకు తెలుసు. నైపుణ్యాభివృద్ధిలో మీ భాగస్వామ్యం, 15o వృద్ధిని సాధించడానికి జిల్లా అధిక సంభావ్య రంగాలతో నిర్దిష్ట అంశాలపై మీ విద్యార్థి ప్రాజెక్టుల పరిశోధన కోసం మేము ఎదురుచూస్తాము. ప్రజలకు ఉపయోగపడే విధంగా మీ పరిశోధన ఫలితాలు ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు, శ్రీ సత్య సాయి జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అని, అందరి సహకారంతో జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించడానికి మన ముందున్న ప్రధాన కర్తవమని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ప్రజల తలసరి ఆదాయం 45వేల డాలర్లతో, 15 శాతం గ్రోత్ రేటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వంస్వర్ణాంధ్ర2047 విజ న్లక్ష్యాన్నిచేపట్టిందన్నారు. స్కిల్ డవె లెప్మెంట్‌ద్వారాయువతకువిస్తృత ఉపాధి అవకాశాలను కల్పించే అంశాలలో



శిక్షణా కార్యక్రమాలు, ప్రతి నెలా రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లాలో స్థూల ఉత్పత్తిని పెంచేందుకు దోహదం అవుతున్న 14 ప్రభుత్వ శాఖల ద్వారా రానున్న 2024-29ఐదేళ్లకాలంలో అభివృద్ధి సామర్థ్యాలను గరిష్ట స్థాయిలో సద్వినియోగం తెచ్చే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకుంటూ విజన్ కార్యాచరణఅమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయుచున్నామనితెలిపారు. ఈకార్యక్రమంలో యూని వర్సిటీ చైర్మన్‌భరత్ లాల్ మీనా, డాక్టర్ రూప వాసుదేవన్, గోరంట్ల ఎమ్మార్వో మారుతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

- పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు
- పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచిత పరీక్షలు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం,అక్టోబర్ 29 మనంన్యూస్ బ్యూరో :**
ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలు ఆవరణలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ సైతం జనరల్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఉచితంగా ఈసిజి, 2 డి ఎకో, డెంటల్ , కంటి పరీక్షలు, బిపి, తదితర పరీక్షలు ఆయా విభాగాల వైద్యులు, సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వ తేదీ వరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులోభాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపును పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకొరకుఏర్పాటుచేయటంజరిగిందని తెలియ



జేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సకాలంలో వైద్యపరీక్షలుచేయించి,ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. నిత్యం ప్రజల సేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి వైద్య సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి,ఏ.ఆర్అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా,డీఎస్పీలువి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, ఎస్బీ సి.ఐ ధరణీకిశోర్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్ మరియు జిల్లా సర్వజన ఆసుపత్రి, కిమ్స్ సవీర, యాపిల్ డెంటల్ ఆసుపత్రుల నుండీ డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ సౌజన్య , డాక్టర్ భవానీశంకర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ రామ్ ... ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బుల్ , రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దు



మంత్రి వెల్లడించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో మంత్రి సవితమ్మ పాల్గొని ప్రసంగించారు. పెనుకొండ మున్సిపాల్టీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తు న్నామన్నారు.తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కియా వంటి పరిశ్రమలు ప్రస్తుతం పెనుకొండలో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలను తీసుకురానున్నామని, నేపథ్యంలో పట్టణంలో మౌలిక వసతుల కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెనుకొండలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఉద్యోగులు, ఇతరులు అనంతపురం, పుటపర్తి వంటి ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారన్నారు. పట్టణంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తే, పెనుకొండలోనే నివాసం ఉండడానికి అవకాశంఉంటుంద ̍న్నారు. ఇదే విషయమై ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లానని , పెనుకొండలో మౌలికవసతుల కల్పనకునిధుల కేటాయింపునకు ఆయన సుముఖం వ్యక్తంచేశారని మంత్రి వెల్లడించారు. **పన్నుల వసూళ్లలో రాజీ పడొద్దు:** ప్రభుత్వంపైనే కాకుండా సొంతంగానూ ఆదాయ మార్గాల పెంపుదలపై మున్సిపల్ అధికారులు దృష్టిసారించాలని మంత్రి సవితమ్మ స్పష్టంచేశారు. ముఖ్యంగా పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చూపొద్దన్నారు. పన్నుల బకాయిల వసూళ్లలో రాజీపడొద్దని, రాజకీయ ఒత్తిళ్లను పట్టించుకోవొద్దని మున్సిపల్ అధికారులకు మంత్రి స్పష్టంచేశారు. అధికార, ప్రతిపక్షాలు సైతం పట్టణ అభివృద్ధిలో రాజకీయాల కతీతంగా వ్యవహరించాలని సూచించారు. తమకు ట్యాక్స్ గా ఎక్కువగా వేశారని ఇటీవల కొంతమంది తనను సంప్రదించారని తెలిపారు. పన్నుల విధింపు కంప్యూటరీకరణ ప్రకారమే జరుగుతోందని, ఎంత పన్నువస్తే అంతా చెల్లించాల్సిందేనని తెలిపినట్లు వెల్లడించారు. ఇలా ఏ పార్టీ నాయకులైనాపన్నుల వసూళ్లలో విషయంలో జోక్యం చేసుకోవద్దని మంత్రి కోరారు. ఇటీవల చంద్రబాబు ప్రభుత్వం చెత్త పన్ను తొలగించి, ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. **దాతల సాయం తీసుకోండి:** కేవలం ప్రభుత్వమిచ్చే నిధులపైనే ఆధారపడకుండా, సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాల సేకరణపై వినియోగంపై దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులకు మంత్రి సవితమ్మ సూచించారు. దాతల నుంచి విరాళాల సేకరణకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కూడా ముందుకు రావాలని,అందరి ధ్యేయం పెనుకొండ పట్టణాభివృద్ధే కావాలని తెలిపారు. త్వరలో శ్రీకృష్ణదేవరాయులు, బాబయ్యస్వామి ఉరుసు, ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వం ఉంటేనే పదవులు

- నా గెలుపు కోసం పని చేసినా.. చేయకపోయినా.. పార్టీ వారంతా నా వారే
- కార్యకర్తలను కలుసుకునేందుకు మంచి అవకాశం
- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



**అనంతపురం, అక్టోబర్ 29 (కలెక్టరేట్ ) మనంన్యూస్ :**
తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటేనే భవిష్యత్తులో పదవులు దక్కుతాయి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్,పార్టీపరిశీలకులు లక్ష్మీనారాయణ అన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో మంగళవారం టిడిపి సమావేశం,సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఏదో కారణం వల్ల పార్టీ నాయకులు దూరంగా ఉన్న అటువంటి వారిని విస్మరించారని తెలియజేశారు. పార్టీ అన్న తర్వాత అందరం కుటుంబ సభ్యులమే నని కష్టసుఖాలను భరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ వారంతా నా వారే నన్నారు. నియోజకవర్గంలో లక్షకు మించిన సభ్యత్వం నమోదు చేసి ముందడుగు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరూఇదిబాధ్యతగాతీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతంచేస్తున్నసభ్యత్వం భవిష్యత్తులోపదవులుకావాలన్నవారంతాతప్పనిసరి అన్నారు. పార్టీ ప్రతిష్టను భుజ స్కందాలపై వేసుకొని, కలిసి కట్టుగాముందుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదు బాధ్యత నెరవేర్చతకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



# దీపావళి విశిష్టత ఏంటి?



– ఈ పండుగ వేళ డిపాలను ఎందుకు వెలిగిస్తారంటే

**మడకశిర, అక్టోబర్ 29,మనంన్యూస్:** హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణాసంచా కాల్చి, ఇంటి గడప ముందు దీపాలు వెలిగించి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. నరకాసూరుడనే రాక్షసుడిని సంహా రించిన మరుసతిరోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళిని జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సమ హరించి శ్రీరాముడు సతీ సమేతంగా అయోధ్యకు తిరిగివచ్చి నప్పుడు కూడా ప్రజలు అనందోత్సవాలమధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెబుతోంది. ఇంట్లోని ప్రతికూల శక్తులను తొలగించి నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ దీపావళి. హిందువులతో పాటు జైనులు, బౌద్దులు, సిక్కులు, ఇతర మతస్తులు ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పార్వదినమే దీపావళి. ఆశ్వజ బహుళ అమవాస్య రోజున దీపావళి పండుగను జరుకుంటారు. రామా యణం లోను దీపావళి ప్రస్తావన ఉంది. పురాణ కథనం ప్రకారం భూదేవి, వరాహ స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు శ్రీ హరి చేతిలో చావులేని విదంగా తల్లి చేతులోనే మరణించేలా వరం పొందుతాడు. వర గర్వంతో లోక కంఠ కుడిగా తయారైన నరకుడు మూల్లోకాలను పట్టింపిడించాడు. నరకాసూరుడి బాధలు భరించలేనిదేవతలు, మనుషులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. వారి మొర ఆలకించిన మహా విష్ణువు ద్వాపరయుగంలో కృష్ణుడుగా అవతరించి సత్యబామతో నరకాసూరుని సంహారంప జేశాడు. నరకా సుర సంహారంతో అందరు ఆనందంగా బాణాసంచాలు పేల్చి, దీపాలు వెలిగించి దీపావళి పండుగను చేసుకున్నారు. చతుర్థినాడు నరకాసురుడు మరణించగా ఆ తర్వాత దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని ఐదు రోజులు పండుగగా జరుపు కుంటారు. అశ్విజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు కార్తీక శుద్ధ విదియ "భగినీహస్తభోజనం"తో ముగు స్తుంది. అశ్విజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు. ఆ రోజు ఇంటిని శు భ్రంచేసి, పాత సామాన్లను శుభ్రంచేసి కొత్తగా కొనుగోలు చేసిన వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మీ అష్టఐశ్వర్యలను ప్రసాదిస్తుందని ప్రజలు విశ్వసిస్తారు. అందుకే ధనలక్ష్మీ కుబేరులను భక్తిశ్రద్దలతో కొలుస్తారు. బంగారం, వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసినను అంతా శుభం జరుగుతుందని అపారనమ్మకం. అమృతం కోసం దేవతలు క్షిరసగరాన్ని మదించినప్పుడు ధన త్రయోదశి రోజున లక్ష్మీ దేవి ఉద్బవించినట్లు పురాణాలు చెబుతు న్నాయి. అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది. ఏ వస్తువు ఇంటికి తెచ్చిన అది అమృతబాండం అవుతుందని చాలమంది ప్రజలు నమ్ముతారు. దీపం ఐశ్వర్యంఅని, అంధకారం దరిద్రమని, దీపం ఉన్నచోట జ్ఞానసంపద ఉంటుందని దీపం సాక్షాత్తు లక్ష్మీదేవినని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే దీపావళి రోజు లక్ష్మీదేవికి భక్తిశ్రద్దలతో నమస్కరిస్తే సకల సంపదలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. సనాతన ధర్మంలో ఏ శుభకార్యం జరిగిన



డిపాన్ని వెలిగించడం అనేది ఒక సంప్రదాయం. దీపకాంతిని బ్రహ్మ, విష్ణు, మహేశ్వరలుగా చెబుతుంది శాస్త్రం. దీపంలో కనిపించే ఎర్రని కాంతి బ్రహ్మదేవునిగా, తెల్లని కాంతి పరమశివునికి ప్రతినిధులుగా అని పెద్దలు చెబుతారు. జ్యోతిష్యశాస్త్ర ప్రకారం అశ్విజ మాసం అమవాస్యస్వాతి నక్షత్రం రోజును దీపావళిగా పెద్ద పండుగలా జరుపుకోవడం మన హిందూ సంప్రదాయం.

**సమాచార సేకరణ:**
**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.**

## సచువాలయలా పరిస్థితి అగమ్యగోచరం

ఇంటర్నెట్, ప్రింటర్లు పనిచేయడం లేదు అని

సిబ్బంది,నిర్లక్ష్యపు సమాధానాలతో విసిగిన ప్రజలు



**పామిడి అక్టోబర్ 29 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో చాలా సచివాలయల్లోనీ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది వివరాల్లోకి వెళితే ప్రజలు ఏ విధమైన ఆదాయ ధ్రువీకరణ పత్రం.అలాగే జనన దృవీకరణ పత్రాలు అలాగే.భూముల పాస్ పుస్తకంలను ఇలాంటి వాటిని తీసుకోవాలంటే దాదాపుగా సచువాలయల్లోనే అన్నింటినీ సమకూర్చి అక్కడే తీసుకోవాలని అనీ ప్రభుత్వాలు చెబుతోంటే వాటికి పామిడి మండలంలో మాత్రం ఇక్కడ పరిస్థితి మాత్రం దానికి భిన్నంగా ఇంటర్నెట్ సేవలు లేక వచ్చిన వారితోనే ఫోన్లో హాట్ స్పాట్ ఆన్ చేయించి వారిపనీ చేసీపంపుతున్నారు .అలాగే ఏవైనా దృవీకరణ పత్రాలు తీసివ్వాలీ అని అడిగితే ప్రింటర్లు పనిచేయడం మేము ఏమి చేయల్ల అని సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు ఇప్పటికైనా ప్రజల, సచివాలయ సిబ్బంది పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే వాటికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కదిరి నియోజవర్గ అభివృద్ధికి సహకరించండి

**కదిరి అక్టోబర్ 29 మనంన్యూస్:** కదిరి నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ టీ.ఎస్.చేతన్‌తో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతన్ కు కదిరి అభివృద్ధికి సహకరించాలని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని అలాగే కాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కోనేరు కదిరి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఎమ్మెల్యే తెలిపారు.



## రక్తదానం చేయండి... మరొకరికి ప్రాణదాతలు కండి

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి - ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా.. రామగిరిలో రక్తదాన శిబిరం - రక్తదానం చేసిన సి.ఐ.శ్రీధర్ , ఎస్.ఐ. సుధాకర్ యాదవ్



**రామగిరి అక్టోబర్ 29 మనంన్యూస్ :** అన్ని దానాల్లో కంటే రక్తదానం చాలా గొప్పదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సీఐ శ్రీధర్, రామగిరి ఎస్.ఐ.సుధాకర్ యాదవ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని పరిటాల శ్రీరామ్, డిఎస్పి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడంతోపాటు, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ. సుధాకర్ యాదవ్ తో పాటు మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా రక్తదాన శిబిరంపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. గతంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా కూడా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అన్నదానం, విద్యాదానం ఇలా అన్ని దానాల కంటే ప్రాణాలు నిలిపే రక్తదానమే మిన్న అని ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అవసరాల నేపథ్యంలో



చాలా మంది రక్తం లేక చనిపోతున్నారని.. రక్తం సరైనసమయంలోఅందిస్తే ప్రాణాలు నిలబెట్టవచ్చన్నారు. పోలీస్అమరవీరులసంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగాఉందన్నారు. పోలీసులు విధి నిర్వహణ లో ఎన్నో సేవలు అందిస్తుంటారని... ఇలా వారు సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం అభినందనీయ మన్నారు. అమరవీరులను స్మరించుకోవడమే కాకుండా ... పోలీసులు అందించే సేవలు గురించి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

## సమస్యల పరిష్కారానికే మండల సర్వసభ్య సమావేశం

డియల్ డిఓ నాగేశ్వరరావు



**శెట్టూరు అక్టోబర్ 29 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలనుపరిష్కరించటానికే మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని డియల్ డీఓ నాగేశ్వరరావు పేర్కొ న్నారు. మండల కేంద్రంలోనిస్థానిక సమావేశ భవనంలో ఎంపీపీ లక్ష్మీదేవి సోమనాథ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి డియల్ డీఓనాగేశ్వర రావు తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఇంచార్జ్ ఎంపీడీఓ రఘురామరాజువైస్ ఎంపీపీ చెవుల కృష్టప్పలుహాజరైనారు. ఈసందర్భంగా గౌరవ సభ్యులు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల్లో విద్యుత్ ,త్రాగునీరు, రహదారులు, విద్యా, వైద్యం, పెండింగ్ లో ఉన్న రహదారులపునర్నిర్మాణాలు తదితర అంశాలపై ఆయాగ్రామాలసర్పంచులుఎంపీటీసీలు సంబంధిత అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రత్యేకంగా ములకలేడు గ్రామంలో నెలకొన్న చెరువులో ఉన్ననీరు లీకేజీ లపై ఎంపీటీసీ సభ్యులు జియల్.లింగప్ప ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నిసార్లు ఇదే సమావేశంలో సమస్యను చెప్పిన సంబంధింత అధికారులు నిర్లక్ష్యం వహించడం పై ఆవేదనచెం దారు అదే విదంగా ములకలేడు గ్రామంలో స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థలో ఉన్నదని గతంలో ఎన్నిసార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి ప్రయోజనం లేకపోయింది కావున ఇకనైనా శిథిలావస్థలోఉన్నఆరోగ్య ఉపకేంద్ర భవనస్థానం లోనూతనభవనాన్నిమంజూరు చేయాలని సర్వసభ్య సమావేశంలో వ్రాత పూర్వకంగా విన్నవించారు. బొచ్చుపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమయానికి శ్రీరామిరెడ్డి త్రాగునీరుకుడా ప్రజలకు అందకపోవడం చాలా బాధాకరం అని ఎంపీటీసీ నరసింహులు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు స్పందించిన సంబంధిత అధికారులు త్వరలో త్రాగునీరుసరఫరా కోసం బోరు వేయించి త్రాగునీటికొరత తీరుస్తామన్నారు. ఈ సమావేశానికి పశుసంవర్ధక, వ్యవసాయ, అటవీశాఖ, ఆర్టికల్చర్, పోలీస్, హౌసింగ్, పంచాయితీ రాజ్, ఆర్టీసీ,శిశు సంక్షేమ శాఖ,ఉపాధిహామీ,తదితర శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, హాజరైనారు.



# జీవిత బీమా కుటుంబానికి ధీమా




## డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి

**డి హిరేహల్ అక్టోబర్ 29 మనం న్యూస్ :** కుటుంబంలో ప్రతి ఒక్కరూ జీవిత బీమా తీసుకోవడంతో ఆ కుటుంబానికి మంచి ప్రయోజనమని సోమలాపురం బ్రాంచ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజేష్ అన్నారు బ్యాంకు సేవలు ప్రజలకు మరింత సులభతరంగా చేయడం కోసం బ్యాంకులు కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా సేవల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం నాడు మండలంలోని పులకుర్తి గ్రామంలో బ్యాంకు ఖాతాదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా గ్రామాలలో రైతులు డ్వాక్రా మహిళలు ఇతర ప్రజల ఆర్థిక అభ్యున్నతి కోసం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అనేక సేవలను అందిస్తున్నదని ఈ సేవలను వినియోగిస్తూ ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలని సూచించారు అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, మరియు ప్రధానమంత్రి సురక్ష యోజన బీమాలు అందుబాటులో ఉన్నాయని ఈ భీమా ద్వారా అతి తక్కువ ప్రీమియం భీమా చెల్లించి భీమా పొందవలసిందిగా తద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి ధీమాగా ఉంటుందని అన్నారు గతంలో ఈ బీమా కలిగినటువంటి నీలకంఠ అనే వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు బీమా సొమ్మునుఈసందర్భంగావారిఅందించడం జరిగినది అలాగే రైతులకు సంబంధించి క్రాప్ లోన్ ట్రాక్టర్ లోన్లు ఎటువంటి తనకా లేకుండా లోను ఇవ్వడంజరుగుతుందనిదీనిని కూడా ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమం నందు ఫీల్డ్ ఆఫీసర్ సాగర్, సెకండ్ ఆఫీసర్ పద్మ, దినేష్ తిప్పేస్వామి గోవిందు తదితరులు పాల్గొన్నారు

# ఆర్డిటీ ఏఎఫ్ ఎకాలజి ఆకార్న్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ



## – పండ్ల తోటలపై ప్రత్యేక అవగాహన

**మడకశిర, అక్టోబర్ 29,మనంన్యూస్:** ఆర్డిటీ ఏఎఫ్ ఎకలాజీ ఆకార్న్ ఆధ్వర్యంలో రైరులకు శిక్షణ, పండ్ల తోటలు పెంపకం పట్ల ప్రత్యేక అవగాహన కల్పించినట్లు ఫీల్డ్ సూపర్ వైజర్లు రమేష్, యల్లప్పులు తెలిపారు. మడకశిర పట్టణంలోని వెలుగు కార్యాలయంనందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్ర రెడ్డి మాట్లాడుతూ పండ్ల తోటలు ఏ విధంగా పెంచుకోవాలి, ఆగ్రో ఫారెస్ట్రీ ఉన్న రైతులకు ఎన్ని ఉపయోగాలు ఉంటాయి, చింత మామిడి, నేరేడు, జామ, సపోటా, ఉసిరి కలిగి ఉన్న రైతులు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, మందులు ఏ విధంగా పిచికారి చేసుకోవాలి. ఏ సమయంలో కత్తిరింపులు చేసుకోవాలి వంటి మొదలగు అంశాల పైన రైతులకు అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం లోని ప్రస్తుతం 19 రకాల మొక్కలు పంపిణీ చేస్తున్నామని వాటికి మూడు సంవత్సరాల వరకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుండి సహాయం అందిస్తున్నామన్నారు. కందకాల వల్ల ఉపయోగాలు, భూమిని ఏ విధంగా చదునుచేసుకోవాలి, ఫారం పండ్లు ద్వారా భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి తదితర విషయాలను ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ అయిన సుందర్ రాజు వివరించాడు. మండల వ్యవసాయ శాఖ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కంది పంటకు, వివిధ రకాల పంటల్లో ఏ విధంగా మందులు పిచికారి చేసుకోవాలి, ప్రతి ఒక్కరు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని, క్రాప్ లోన్ తీసుకునేముందేఇన్సూరెన్స్ రావాలంటే బ్యాంకులో ఏ పంటకు ఇన్సూరెన్స్ అవసరమో అక్కడనే నమోదు చేసుకోవాలని ఆ పంట సమయంలో ఏమైనా నష్టపోతే దానికి సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వారు చెల్లించడానికి అర్హత కలిగి ఉంటారని ఎఓ వివరించారు.ఆర్డిటీ రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ 15 మండలాల్లోనూ ఆర్డిటి పనులు జరుగుతున్నాయని వాటికి ఎటువంటి అపోహ పెట్టుకోకూడదని తెలియజేశారు. మనం ప్రస్తుతం ఉన్న పథకాలలో స్పోర్ట్స్, ఉమెన్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ చేస్తున్నామని వాటికి ఎవరైనా అర్హత గల వారిని మనం గుర్తించి వారికి సహాయం అందిస్తామన్నారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ శంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మన ఏరియాలో పదివేల ఎర్రచందనం మొక్కలను ఆన్ బోర్డు అయిన రైతులకు మొక్కలను పంపిణీ చేశామన్నారు.వీరందరూ బార్డర్ క్రాప్ లో పెట్టుకున్నారు కావున మీరు ఆగ్రో ఫారెస్ట్రీకి మారడమైనది మరియు 10 శాతం ప్రధాన పంట కాకుండా ఇతర రకమైన మొక్కలు ప్రతి ఒక్క రైతు బార్డర్లో కలిగి ఉన్నారన్నారు. ఎర్రచందనం మొక్కలు నాటుటకు కేంద్ర ప్రభుత్వం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు పర్మిషన్ ఇచ్చారని మీరు ఎటువంటి అపోహలు కలిగించకుండా నాటుకోవాలని ఆయన తెలియజేశారు.రాబోయే15నుంచి 20 సంవత్సరాలలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చున్నారు.పలువురు రైతులు మాట్లాడుతూ ఈ కర్బన ఆదాయం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించగా ఈ విషయంపై కోఆర్డినేటర్ శంకర్ మాట్లాడుతూ రాబో బ్యాంకు నెదర్లాండ్ నుండి రాబోయే 6 నెలల్లో నేరుగా మీ అకౌంట్లో జమ అవుతుందని సమాధానం చెప్పారు.ఈ సమావేశం లో ఫీల్డ్ సూపర్వైజర్స్ ఎల్లప్ప రమేష్,రైతులు, కౌన్సిల్ మెంబర్స్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీడిపి సభ్యత్వాల నమోదుతో ప్రతి కార్యకర్తలో మనోధైర్యం నింపిన చంద్రబాబు



**పామిడి అక్టోబర్ 29 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలో గల ప్రతి టీడీపీ సభ్యత్వం చేసిన కార్యకర్తలకు మీ కుటుంబాలకు చంద్రబాబు నాయుడు అండదండలతో మీకు ముందుండి నడిపించే ఒక జన జగజ్జేత అని ఆయన ఆదేశాల మేరకు మరియు గుంతకల్ ఎంఎల్ఏ గుమ్మనూరు జయరాం తమను నమ్ముకున్న కార్యకర్తలకు గుండె నిబ్బరాన్ని ఇస్తున్న ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ చెప్పిన మనోధైర్యంతో పామిడి నగర పంచాయతీలోటీడీపీముఖ్యనాయకులు ఒకటి, రెండువార్డులుకొండాపురంగ్రామంలో మండలంలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఊపందుకున్నాయి ,తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోఈశ్వర్ మాట్లాడుతూ సభ్యత్వం చేయించుకోవడం ద్వారా రెండు లక్షల నుండి ఐదు లక్షల వరకు ప్రమాద భీమా పాలసీలు వర్తి స్తాయి.ప్రతి ఒక్కరుభీమా చేయించిన కార్యకర్తల కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు చేసే పెద్దమహోత్తరమైనకార్యక్రమం ఈ కార్యక్రమంలో లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్య దర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, మాజీటౌన్కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శిపసుల శ్రీరాములు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి కరూరు శివ శంకర్, టౌన్ యూత్ లీడర్ 4 వార్డు రవి,కాలాపురంసుంకిరెడ్డి కొండాపురం గ్రామస్థులు వలిపి రామాంజి నేయులు, రంగస్వామి, మండ్ల రాజు,శ్రీరాములు,ప్రసాద్,మారుతి,రంగా, సెక్షవాలి,వై.రమేష్, నరసప్ప, లక్ష్మన్న, లక్ష్మయ్య, ఐటీడీపి సభ్యులు ఆవుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయా పాఠశాలలో చదరంగం పోటీలు



**లేపాక్షి అక్టోబర్ 29 మనంన్యూస్ :** లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలోమంగళవారం ఉదయం రాష్ట్ర స్థాయి పోటీలు ప్రిన్సిపాల్ నాగరాజు, ప్రధానోపాధ్యాయులు వివి.గిరి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 13 ఉమ్మడి జిల్లాల నుండి 130మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి రోజు గ్రూపుకాంపిటేషన్కిందచెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు పోటాపోటీగా పోటీ పడ్డారు. బుధవారం ఉదయం తో ఈ పోటీలు ముగుస్తాయని విజేతలైన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలోఎంఈఓలునాగరాజు, కుళ్లాయప్ప, ఎసీఎఫ్ జిల్లా కార్యాదర్శి మొరార్డియాదవ్ ఆర్గనైజర్ సురేష్, పరిశీలకులు ఉమేష్ కుమార్. ఉదయ్ కుమార్.శివ,ఆదిరత్నకుమార్తోపాటువ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# కోతులగుట్ట గుర్రపుకొండ గ్రామాలలో పొలం పిలుస్తోంది



**మడకశిర, అక్టోబర్ 29,మనంన్యూస్:** మడకశిర మండలంలోని కోతుల గుట్ట, గుర్రపుకొండ గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దే తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా కంది, మొక్కజొన్న, రాగి పంటలను పరిశీలించారు.కంది పంట ఆశాజనకంగా ఉన్నందున పూత పిందె బాగా వచ్చి అధిక దిగుబడి పొందడానికి ఎకరాకు 13-0-45 ( నీటిలో కరిగే ఎరువు) 1 కేజీ పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే కందిలో శనగపచ్చ పురుగుఆశించిందనినివారణకుక్వినాల్ ఫాస్ అనే మందు 400 మిల్లీలీటర్లను 200లీటర్లనీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచిం చారు. వ్యవసాయఅనుబంధశాఖలఅధికారులు,సిబ్బంది పాల్గొని వారి వారి శాఖలలో జరుగుతున్నఅభివృద్ధిసంక్షేమపథకాలనువివరించారు.కార్యక్రమంలో ఎంపీటీసీపాండురంగప్ప,రైతుసేవకేంద్రంసిబ్బందితిప్పేస్వామి,రైతులు పాల్గొన్నారు.



# కర్ణాటక మద్యం స్వాధీనం

**సోమందేపల్లి అక్టోబర్ 29,మనంన్యూస్:** మండల పరిధిలోని నల్ల గుండ్రా యినపల్లి క్రాస్ వద్ద మంగళవారం నాడు కర్ణాటక అక్రమ మద్యం రవాణా చేస్తుండగా స్కోడా కారు ఒక స్కూటర్ను అదేవిధంగా 9 బాక్సులు కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకోవడంజరి దిగిందని కర్ణాటక మధ్యాన్ని రవాణా చేస్తు పట్టుబడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన గిరీష్ ని మరియు సోమందేపల్లి గ్రామానికి చెందిన రామాంజి అనే వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు ఈ దాడిలో సీఐహరికృష్ణ ఓం సింహ ఎస్సై కృష్ణయ్య, భీమ్లా నాయక్ హెడ్ కానిస్టేబుల్లు కానిస్టేబుళ్లు మల్లికార్జున, లక్ష్మీనారాయణ, దేవేంద్ర నాయక్, భరత్ కుమార్లు పాల్గొన్నారు



# కర్ణాటక మద్యం పట్టివేత

గ్రామాలలో బెల్ట్ షాపులు వద్దు - ఎక్సైజ్ సీఐ ఫరూఖజం



**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 29 మనంన్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేంకు చెన్నేకొత్తపల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలోని కనగానపల్లి మండలం మద్దలచెరువు గ్రామంలో ఒక వ్యక్తి వద్ద నుండి 45 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, ఎనిమిది180ఎం.ఎల్ బాటిల్స్ ఆంధ్ర మద్యము స్వాధీనం చేసుకుని అతనిపై కేసునమోదుచేసినట్లు ఎక్సైజ్ సి ఐ తెలిపారు. సిఐ ఫరూఖజం మాట్లాడుతూ సికేపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో కర్ణాటక మద్యం గాని బెల్టుషాపులుగాని నిర్వహించరాదని తెలిపారు.ఎవరిదగ్గరైనామద్యం నిల్వ ఉంటేచట్టపరమైనచర్యలుతీసుకుంటామనిఆయనవిజ్ఞప్తిచేశారు.ఈదాడులలో ఎస్ ఐశివప్రసాద్,హెడ్‌కానిస్టేబుల్‌చంద్ర,శంకర్‌నాయక్,నాగార్జున పాల్గొన్నారు.

# పంటల భీమా ప్రీమియం

అమడగూరు వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి



**అమడగూరు అక్టోబర్ 29 మనంన్యూస్ :** మండల కేంద్రం లోని రైతులు పంటల భీమా ప్రీమియం చెల్లించాలని వ్యవసాయ అధికారి ఓ ప్రకటన లో తెలిపారు.రబీ 2024 సీజన్ లో వరి, వేరుశెనగ, టమోటా, పంటలు సాగు చేసే రైతులు పంట భీమా చేయించు కోవాలన్నారు వరికి డిసెంబర్ ఆఖరులోపు, వేరుశెనగ, టమోటా పంటలకు డిసెంబర్ 15 తేదీ లోపు నమోదు చేసుకోవాలని వరి పంటకి 630 రూపాయలు, వేరుశెనగ పంటకు 480 రూపాయలు, టమోటా పంటకు 1600 రూపాయలు ప్రీమియం రైతులే చెల్లించాలన్నారు. మీసేవ, సచివాలయాలలో రైతులు భీమా ప్రీమియం చెల్లించాలని కోరారు

## దాడులు నిర్వహించిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు



**డి. హీరేహాల్ అక్టోబర్ 29 మనంన్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామ శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారం మేరకు మంగళవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఒక హిటాచిని పట్టుకుని సీజ్ చేసినట్లువిజిలెన్స్అధికారి రాజశేఖర్ తెలిపారు.పట్టుబడిన హిటాచి, టిప్పర్లను మండలరెవెన్యూ, పోలీస్ అధికారుల కస్టడీకి తరలించినట్లు వారు తెలిపారు.



# గుండేగౌడ అస్పత్రిలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరంకు అనూహ్య స్పందన

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి





**అమరాపురం, అక్టోబర్ 29,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం లోని గుండెగౌడ ఆస్పిటల్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానకు అనూహ్య స్పందన లభించడం విశేషం.ఈ శిబిరంలో హిందూరం తేజ ఆస్పత్రి గుండె వైద్యనిపుణులు డక్టర్ మురళి కృష్ణ, పాల్గొని గుండె వ్యాధు లకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. అదే విదంగా డాక్టర్లు వీరన్న ఎంబిబిఎస్,అర్వద్ బిఎఎంఎస్,మధు బిఎఎంఎస్,పునీత కుమార్ ఓపితోమెట్రిస్ట్ పాల్గొని వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఉచిత గుండె వైద్య శిబిరానకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితనబీపీ, తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తమ ఆహ్వానం మన్నించి ఉచిత గుండెవైద్యశిబిరానకువిచ్చేసిన తిప్పేస్వామికి గుండెగౌడ ఆస్పిటల్ నిర్వాహకులు శాలువాకప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానిం చారు. డాక్టర్ గుండె గౌడ దంపతులు శ్రీమతి విజయలక్ష్మీ ఏర్పాటుచేసిన తేనేటి విందులో తిప్పేస్వామితో పాటు డాక్టర్లు పాల్గొన్నారు. ఈ ప్రాంత వాసులే కాక, కర్నాటక ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

# పక్ష వాతానికి నూతన చికిత్స విధానం..

న్యూరా లజిస్ట్ డాక్టర్ జాషువా కాలేబ్ - కిమ్స్ సవీరలో అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్స్ దినోత్సవం

**అనంతపురం అక్టోబర్ 29 మనంన్యూస్ ప్రతినిధి :** పక్షవాతంకు నూతన చికిత్స విధానం అవలంభించి రోగులకు తక్షణ వైద్య చికిత్సలు అందించి నయం చేస్తున్నట్లు అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ న్యూరాలజిస్ట్, సీనియర్ కన్సుల్టెంట్ డాక్టర్ జాషువా కాలేబ్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్స్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా అక్టోబర్ 29న పక్షవాత దినోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు.పక్షవాతం గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోవడం వలన ప్రతి నిమిషం 1.9 మిలియన్ల నరాలు మెదడులో చనిపోతూ ఉంటాయన్నారు.దీని వలన రోగి అవయవాలు అచేతనం కావడం జరుగుతుం దన్నారు.పక్షవాతం లక్షణాలు, సులువుగా గుర్తించడంబి, ఈ, ఎఫ్, ఏ,ఎస్,టి అనే పదమును ఉపయోగిస్తారన్నారు.. బి అనగా బ్యాలెన్స్ అని, నడుస్తున్నప్పుడు అదుపుతప్పడం, ఈ అంటే ఐస్, చూపులో కలిగే లోపమన్నారు.ఎఫ్ అంటే మూతి వంకర పోవడం, ఏ అంటే ఆర్మ్ చేతులు, కాళ్లు చచ్చుపడటం, ఎస్ అంటే స్పీచ్, మాట తడబాటు పడడం. టి అంటే టైమ్ సమయం యొక్క



ప్రాముఖ్యతయని అన్నారు.పక్షవాతం వచ్చినప్పుడు వీటిలో ఏదో ఒక లక్షణం ఉన్నపాటున రావడం జరుగుతుంద న్నారు.పక్షవాతంను త్వరితగతిన గుర్తించడం అత్యంత ప్రాముఖ్యమైన విషయమన్నారు.మొదటి నాలుగైదు గంటలు చాలా ప్రాముఖ్యమని, నూతన చికిత్సా విధానాలైన థ్రాంబోలైసిస్ లేదా థ్రాంబెక్టమీ ద్వారా మనిషి పూర్తిగా కొలుకోవడానికి అవకాశం ఉంటుంద న్నారు. మొదటి మూడు గంటలలో థ్రాంబోలైసిస్ ద్వారా చికిత్స చేసినట్లైతే వ్యక్తి కొలుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. పక్షవాతం వచ్చిన వెంటనే తగిన వైద్యం అందించడానికి కావాల్సినఅన్ని సదుపాయాలు కలిగిన వైద్యశాలకు చేరుకోవడం ముఖ్యమన్నారు. ఇలా చేయడం ద్వారామొదటినాలుగైదుగంటల లో ప్రాముఖ్యమైన సమయం వృథా కాకుండా వెంటనే చికిత్స చేయవచ్చన్నారు. తద్వారా రోగి తొందరగా కొలుకొనుటకుఅవకాశం ఉంటుంద న్నారు .పక్షవాతం బారిన పడకుండా ఉండడానికి బిపి, షుగర్, కొలెస్ట్రాల్, ఊభ కాయం, మద్య పానం,ధూమ పానం వంటి అలవాట్లు ఉన్నవారు వైద్య పంవేక్షణలో ఉండాలన్నారు.ప్రతి రోజు వ్యాయామం చేయడం, సరైన ఆహారం తీసు కోవటం వంటి అలవాట్లను అలవరుచుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చన్నారు.ప్రపంచ పక్షవాత దినత్సవం రోజు విద్యావంతులైన ప్రజలు ఈ జబ్బు గురించి, నూతన వైద్య విదానాలైన థ్రాంబోలైసిస్ థ్రాంబెక్టమి వంటివాటి గురించి అవగాహన పెంపొందించు కోవాలన్నారు.ప్రజలు అనాగరికమైన నాటు వైద్యం ద్వారా ఆరోగ్యం పాడు చేసుకోకుండా సరియైన మార్గంలో నడిపించడం విద్యావంతుల కర్తవ్యమన్నారు.కిమ్స్ సవీరా హాస్పిటల్‌లో స్ట్రోక్ చికిత్సకిమ్స్ సవీరా హాస్పిటల్ ఒక స్ట్రోక్ రెడీ సెంటర్, ఇక్కడ 150 కంటే ఎక్కువ మందికి తక్షణ చికిత్సలు అందించి, 30 నిమిషాల లోపు వైద్యం అందించడంలో రికార్డు స్థాయి విజయాన్ని సాధించడం జరిగిందన్నారు.

# పాతూరు మార్కెట్‌ను శుభ్రం చేసారు..

ఎస్.ఆర్ అస్పత్రిలో రోగులకు సేవలందించారు - కొనసాగుతున్న ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎస్.ఎస్.ఎస్. బృందం సేవా కార్యక్రమాలు




**అనంతపురం అక్టోబర్ 29 మనంన్యూస్ ప్రతినిధి :** కేంద్ర యువజన,క్రీడా సంస్థ ఆదేశాల మేరకు దివాళి విత్ మై భారత్ క్యాంపెయిన్ లో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం వారు ఈనెల 27 నుండి 30వ తేదీ వరకూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మార్కెట్ క్లీనింగ్, హాస్పిటల్ వాలంటీరింగ్, ట్రాఫిక్ వాలంటీరింగ్, మై భారత్ ఎక్స్పీరియన్స్ షేరింగ్ వంటి కార్యక్రమాలు చేశారు. పాతూరులో ఉన్న కూరగాయల మార్కెట్ ను శుభ్రపరచడమే కాక పరిసరాల పరిశుభ్రతపై అక్కడి దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఎస్.ఆర్.హాస్పిటల్‌లో మంగళవారం ఎన్.ఎస్. ఎస్.వాలంటీర్లు రోగులకు సేవలందించారు. అంతేకాక పాతూరు మార్కెట్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధికరణ చేశారు. దీపావళి సందర్భంగా మట్టితో చేసిన ప్రమిదలు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2 విభాగం వారు ప్రజలకు అందించనున్నారు. మైభారత్ పోర్టల్ యువత కోసం ఏర్పాటుచేసి ఏడాదికావడంతోఎన్.ఎస్.ఎస్యూనిట్ 2 విభాగం వారు ఈ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎన్.ఎస్.ఎస్.యూనిట్ 2 బృందంకు నాయకత్వం వహించిన ఎం. విష్ణుప్రియ ఆధ్వర్యంలో మార్కెట్లో చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డ్ లో చేర్చడం జరిగింది.జన సంచారమున్న ప్రాంతాలలో చెత్తను వేయడం వల్ల ప్రజలు వివిధ రకాల రోగాల బారిన పడతారన్నారు. కావున పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య భారత్ నిర్మాణానికి కృషి చేయాలనివిష్ణుప్రియపిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్లు సంతోష్ నాయక్, వెంకట్,రోజా,తేజస్విని,చందన,ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ఎన్.వై.కె.ఎస్. వాలంటీర్ నందితలు పాల్గొన్నారు.



# టపాసుల విక్రయదారులు తగిన జాగ్రత్తలు తీసుకోండి

డీఎస్పీ వెంకటేశ్వర్లు




**పెనుకొండ అక్టోబర్ 29 మనంన్యూస్ :** టపాసుల విక్రయదారులు తగిన జాగ్రత్తలుతీసుకోవాలనిడి.ఎస్.పి వెంకటేశ్వర్లు అమ్మకం దారులకు తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో టపాసుల విక్రయ కేంద్రాలను పరిశీలించి టపాసుల అమ్మకం దారులకు తగిన సూచనలు ఇచ్చారు. విద్యుత్ తీగలు అమర్చడంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా దుకాణంలో ఫైర్ సేఫ్టీ పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ శ్రీనివాస రావ్ పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటన

**ఓడిచెరువు, అక్టోబర్ 30, మనంన్యూస్:** ఓడి చెరువు మండలంలో నేడు బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ జయచంద్ర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓడి చెరువు మండలం కేంద్రంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగానియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి హాజరై విగ్రహ ఆవిష్కరణ చేయనున్నట్లు చెప్పారు. స్థానిక టిడిపి ,జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# టిడిపి కార్యకర్త వడ్డి వెంకటరామప్ప భౌతిక దేహానికి నివాళులు

– రాష్ట్రమంత్రి సవితమ్మ...



**గోరంట్ల అక్టోబర్ 29 మనంన్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని శిరగంవాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వడ్డివెంకటరామప్పమంగళవారంఅకస్మాత్తుగా హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ బుధవారం సిరగం వాండ్లపల్లి గ్రామానికి మండల టిడిపి నాయకులతో కలసి వెళ్లి వెంకట రామప్ప భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి, తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతి చెందినవెంకట రామప్ప కుటుంబం సభ్యులను ఓదారుస్తూ అ ధైర్య పడకండి పార్టీ మేము అండగా ఉంటామని మీకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటా మని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. .ఈ కార్యక్రమంలోగోరంట్లమండలకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# సివిల్ సప్లై హమాలీలకు దసరా బోనస్, కూలి రేట్ల పెంచాలి

**పుట్టపర్తి అక్టోబర్ 29 మనంన్యూస్ :** పౌరసరఫరాల శాఖ పరిధిలో మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న హమాలీలకు దసరా బోనస్ కూలి రేట్ల పెంపు వెంటనే అమలు చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి అశ్వర్థ నాయక్ కు సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ సంఘం నాయకులు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల మంది హమాలీలకు 2023 సంవత్సరం 31 తో ముగిసిందని, కొత్తగా 2024 జనవరి 1వ తేదీ నుండి అమలు చేయాలని, క్వింటాలు ప్రస్తుతం 25 రూపాయలు ఉందని, నిత్యవసర సరుకులుధరలుపెరిగినందునఆకూలిహమాలీలకు గిట్టదని, 40 రూపాయలకు పెంచాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో కోరారు. దసరాకి ఇవ్వవలసిన బోనస్ కూడా ఇంతవరకు ఇవ్వలేదని ఈనెల 31న దీపావళి ఉందని దీపావళి కైనా బోనస్ మంజూరు చేయాలని కోరారు. చాలీచాలని వేతనాలతో బతుకుతున్న సివిల్ సప్లై హమాలీలకు న్యాయబద్ధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ డెత్



క్లైములువెంటనే మంజూరు చేయాలని కోరారు. సిఐటియు అనుబంధ సంఘం నాయకులు ఈ ఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా , ఏ యం ఒ పి నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ ఎండి కాసిం అసిస్టెంట్ నవీన్ కుమార్ సిఐటియు జిల్లా నాయకులు వెంకటేష్, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కోశాధికారిరాందాస్జిల్లాఉపాధ్యక్షుడుశ్రీరాములు , సివిల్ సప్లై జిల్లా కార్యదర్శి నాగరాజు చుక్కలింగం ,జిల్లా కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ బెదిరింపుకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**కదిరి అక్టోబర్ 29 మనం న్యూస్:**

చీటింగ్‌బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న తలు పుల మండలం బురుజు పల్లి గ్రామానికి చెందిన చింతకుంట కృష్ణారెడ్డి అలియాస్ డిక్కీ బాబు ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి కదిరి సీఐ నాగేంద్ర తలుపుల ఎస్సై నరసింహుడు దర్యాప్తు ప్రారంభించి వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లి టౌన్ సప్తగిరి నగర్లో నివాసం ఉంటు తనకల్లు మండలంలో పనిచేసే టీచర్ నాడు నేడు పనుల విషయంలో చేశారని ఆమెను డీఈవో సస్పెండ్ చేయగా ఆమె సస్పెండ్ విషయం తెలుసుకున్న కృష్ణారెడ్డి అలియాస్ డిక్కీ బాబు ఆమెకు ఫోన్ చేసి నాకు రాజకీయ పలుకుబడి ఉంది నేను మాట్లాడి మీ సస్పెన్షన్ ఎత్తివేయిస్తాను నమ్మించి మాయ మాటలు చెప్పి ఆమె వద్ద కొన్ని దపాలుగా రూ ఎనిమిది లక్ష రూపాయలు తీసుకొని మోసం చేశారు.మోసం చేసిన విషయం తెలుసుకున్న ఆమె డబ్బు వినికివమని అడగగా ఆమెను తలుపుల లోని ఆఫీస్కు పిలిపించుకొని కత్తితో చంపుతానని బెదిరించి ఐదు లక్షల నగదు మరియు రెండు లక్షలరూపాయలకుప్రాంసల నోట్లు రాయించుకొని ఆమెను మోసం చేసినట్లు ఆమె తలుపుల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పై అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం సదరు ముద్దాయిని తలుపుల గ్రామ శివారులో అధినాయక గుడి వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి రెండు లక్షల రూపాయలునగదు బలవంతంగా వ్రాయించుకున్న ప్రామిసరీ నోట్లు ఫిర్యాదుదారున్ని బెదిరించడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తలుపుల ఎస్సై తెలిపారు. అలాగే గతంలో ఇతని మీద ఆరు కేసులు ఉన్నాయని అంతేకాక ఇతని మీద రౌడీషీట్ కూడా ఉన్నదని అంతేకాక ఇతను గతంలో కూడా అనేక మందికి మోసం చేశారని ఇతను నుంచి ఎవరైనా మోసపోయి ఉంటే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చని తలుపుల ఎస్సై నరసింహుడు తెలిపారు

# గ్రామాలలో రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సు




**సింగనమల అక్టోబర్ 29 మనం న్యూస్ :** సింగనమల మండలం సలకం చెరువు గ్రామం శోధన పల్లి గ్రామంలో వ్యవసాయ రైతులకు అవగాహన సదస్సు.ఆధునికసాంకేతిక పద్ధతులలో పంట సాగు చేయడం ద్వారా ఆధునిక దిగుబడులు సాధించవచ్చు అని బద్వేల్ ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు మంగళవారం సలకం చెరువు గ్రామం శోధన పల్లి గ్రామాలలోరైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు గ్రామీణ పంట కార్యక్రమాలు బార్ గ్రాఫిక్ ప్రాబ్లం ట్రీ అనాలసిస్ సీజనల్ రైతులకుఅవగాహనకల్పించారు.కార్యక్రమంలో రెడ్డిపల్లి వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు శశికళ మరియు మాధవి రైతులు సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి శేషారెడ్డి నాగలింగం నరసింహులు నారాయణస్వామి పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఈసీ సభ్యులు



**కదిరి అక్టోబర్29 మనంన్యూస్:** మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో ఉండగా వైఎస్ఆర్సిపి సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి మంగళవారం వైయస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాకదిరి రాజకీయ అంశాలు కార్యకర్తల స్థితిగతుల గురించి వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి పూల శ్రీనివాస్ రెడ్డి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా త్వరలోమంచిరోజులు రాబోతున్నాయి ప్రజల్లోఎల్లప్పుడూఉంటూ కార్య కర్తలను కాపాడుకుంటూ ముం దుకెళ్లాలని పూల శ్రీనివాసరెడ్డికి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

# అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది

సీఐ నారాయణరెడ్డి

**కదిరి అక్టోబర్ 29 మనం న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదని కదిరి నారాయణరెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కదిరి పోలీస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి యువకుల నుంచి విశేష స్పందన లభించింది రక్తదాన శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని సిఐ అభినందించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కదిరప్ప యువసేన ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్త దానం చేశారు .ఈ కార్యక్రమం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించడంతో జిల్లా చైర్మన్ కదిరిప్ప పట్టణ సీఐ నారాయణరెడ్డికి కదిరప్ప యువసేన పుష్ప గుచ్చాన్ని అందజేసి రక్తదాన కార్యక్రమం గురించి ప్రశంసలు కురిపిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యు ఐ జిల్లా నాయకులు గాలివీడు ఉపేంద్ర,ఎన్ ఎస్ యుఐతలపులమండలఅధ్యక్షులువంశీ,నాగేంద్ర,రెడ్డెప్ప,కార్తిక్,గౌతమ్, ప్రవీణ్, వేణు,అభిలాష్,రాజా,పవన్,వెంకీ,చరణ్ నాయక్,అక్రమ్,లోకేష్ పాల్గొన్నారు.



# అమరాపురం నుంచి తమ్మడేపల్లి చేరుకోవాలంటే నరకయాతనం

– ఇంత అధ్వానంగా తయారైన రోడ్డుకు మోక్షం ఎప్పుడు...? – పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాహనదారులు శాపనార్థలు





**అమరాపురం, అక్టోబర్ 29,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం నుంచి 2 కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహన దారులు,ఇతరాత్ర వాహన దారులు, ముఖ్యంగా పాదాచారులు ప్రయాణం చేయాలంటే తమ ప్రాణాలు అరచేతుల్లో పట్టుకుని చేస్తున్న ప్రయాణం నరకయాతనంగా తయారయ్యింది.ప్రధాన రోడ్డు గుంతల మయం కావడం, వర్షం వస్తే నీటితో గుంతలు కనబడక పోవడంతో ద్విచక్ర వాహనదారులు పడి పడి లేస్తూ తరచూ ప్రమాదాలకు గురవ్వుతున్నారు.రోడ్డు లెవల్ పేరుతో వీరాపురంనుంచి వలస క్రాస్ వరకు బాగున్న ఆర్ అండ్ బి రోడ్డును అధికారుల సూచనలు మేరకు మంచిగా ఉన్న రోడ్డును కూడా సదరు కాంట్రాక్టర్ త్రవ్వడంతో పాటు కంకర రాళ్లు వేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా దుమ్ము దూళితో మనుషులు, వాహనాలు కనబడక పోవడంతో రోడ్డుపై ప్రయాణం అతి దారుణంగా తయారైంది. దింతో అప్పట్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో పాటు ఆపార్టీ శ్రేణులు కలసి రోడ్డు నిర్మాణం పనులను చేపట్టి వెంటనే పూర్తి చేయాలన్న డిమాండ్ తో పాదయాత్ర చేసిన విషయం తెల్సిందే.అందుకు నిరసనగా వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకగంగా నినాదాలు చేస్తూ విరుపసముద్రం నుంచి అమరాపురం వరకు టిడిపి శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. ఎట్టకేలకు టిడిపితో కూడిన ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నప్పటికి రోడ్డు నిర్మాణం మాట ఊసేలేకపోవడం విశేషం.అమరాపురం నుంచి విరుపసముద్రం కర్నాటక బార్డర్ వరకు వైసిపి పాలనలో రూ 18 కోట్లతో రోడ్డు మంజూరు కావడంతో టెండర్ ద్వారా రోడ్డు నిర్మాణం పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు అమరాపురం నుంచి విరుపసముద్రం వరకు రోడ్డులో ఉన్న కల్వర్టు పనులు పూర్తి చేయడంతో పాటు,రోడ్డు ఇరువైపులా జల్లిని కూడా నింపారు. అయినను తిరిగి ఏమైందో తెలియదుకానీ సదరు కాంట్రాక్టర్ కనుమరుగయ్యారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే రాజు స్పందించి అమరాపురం నుంచి విరుపసముద్రం కర్నాటక బార్డర్ రోడ్డు నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరారు.

# ప్రభుత్వ పథకాలను చేనేతలు సద్వినియోగం చేసుకోవాలి

చేనేత జౌళి శాఖ ఏడి రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావు





**ధర్మవరం అక్టోబర్ 29 మనం న్యూస్ :** చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను చేనేతలు సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడి. రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ ఆఫీసర్ రాజారావులు కోరారు.పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం చేనేత కార్మికులకు చేనేత జౌళి శాఖ ద్వారా అమలు అయ్యే వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకొని తద్వారా జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలన్నారు. అదేవిధంగా నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు వలన సభ్యులకు చేనేత ముడి సరుకు పై ఐదు శాతం జీఎస్టీ రాయితీ ఉంటుందన్నారు.త్రిఫ్ట ఫండ్, ఉచిత విద్యుత్ , ఆర్.ఎం.ఎస్.ఎస్ పథకం ద్వారా 15 శాతము పట్టుదారంపై సబ్సిడీ, తదితర ప్రయోజనాలు పొందే అవకాశం ఉందన్నారు. చేనేత కార్మికులు బ్యాంకుల్లో ముద్రా రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముద్రా రుణాలపై 20 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు.ఆర్. ఎం.ఎస్.ఎస్ ద్వారా చేనేత సహకార సంఘాలకే కాక, చేనేత కార్మికులకు, చేనేత వ్యవస్థాపకులకు చేనేత కంపెనీలు,చేనేత స్వయం సహాయక సంఘాలకు 15 శాతము సబ్సిడీ అందించబడునన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని సోమందేపల్లి, ధర్మవరం, ప్రాంతాలలో చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేసి, చేనేత కార్మికులకు జాకార్డులు, లిఫ్టింగ్ యంత్రాలు, తదితర పరికరాలను 90 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 50 సంవత్సరాలు వయసు పైబడిన 12,712 మంది చేనేత కార్మికులకు నెలకు రు.4000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ రూపంలో అందించడం జరుగుతోందన్నారు. కావున ఇటువంటి పథకాలను చేనేత కార్మికులు అందరూ వినియోగించుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో డి.వో రమణారెడ్డి,ఏడిఈఓ లు సీనా నాయక్, రాజేశ్వరిలతోపాటు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి : ఎస్టీయూ



**అనంతపురం, అక్టోబర్ 29, మనంన్యూస్ :** జిల్లాలో పెండిరగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించారు. ముందుగి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబుని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, సీనియర్ నాయకులు జె.రామన్న, ఎ.అజయ్ కుమార్, ఏపీ మోడల్ స్కూలు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండిరగ్‌లో ఉన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాను విద్యారంగంలో మొదటి స్థానంలో నిలపాలని ఆశిస్తున్నామన్నారు. జిల్లాలో దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ డీఎస్సీలలో సెలెక్ట్ అయిన అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, సీనియారిటీ లిస్టులు విడుదల చేయాలని, ప్రస్తుతం చేపట్టిన మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని. దీర్ఘ కాలంగా కోర్టు కేసులతో పెండిరగ్‌లో ఉన్న ఇంగ్లీషు పదోన్నతులు తక్షణమే ఇవ్వాలని కోరారు. ఒకే సారి పదోన్నతులు పొందిన వారికి జాయినింగ్ తేదీ కామన్‌గా జిల్లా అంతా ఒకే తేదీ ఉండేటట్లు ఉత్తర్వులు ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో కో ఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యాయుల రాష్ట్ర కన్వీనర్ ఫణి భూషణ్, ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్ జి.కిషోర్, రాష్ట్ర కౌన్సిలర్లు శివయ్య ఆచారి, కె.కృష్ణమోహన్, ఎస్.సురేష్ బాబు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వి.రాజశేఖర్, జిల్లా నాయకులు మురళీ, నాగభూషణ, రామక్రిష్ణ, జి.మల్లికార్జున, మండల నాయకులు బాబ్జీ నాయక్, కరణం చంద్ర శేఖర్ స్వామి, రామంజనేయులు, వై.రవి, నగర నాయకులు సురేష్, వెంకటేష్, ఓబులేసు, పరమేశ్వర రెడ్డి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## ఆరు మండలాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు పూర్తి

అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాం : గంగా రాజేష్‌రెడ్డి



**అనంతపురం, అక్టోబర్ 29 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశామని నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ వెన్నపూస గంగా రాజేష్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం యల్లనూరు మండలంలో చేపట్టిన సభ్యత్వ నమోదులో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా గంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాలు నేటికీ పూర్తయ్యాయని, జిల్లాలోనే శింగనమల నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వం నమోదు జరిగి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శింగనమల బీజేపీ సభ్యత్వ నమోదు కోకన్వీనర్ తిప్పులూరు కొండారెడ్డి, నాయకులు కడపం దామోదర్, బుక్కరాయసముద్రం నాయకులు భూమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ పోటీలలో 'భాష్యం' విద్యార్థికి రజతం



**అనంతపురం, అక్టోబర్ 29 మనంన్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు ఈ నెల 24, 25వ తేదీలలో నంద్యాల జిల్లాలో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీలలో భాష్యం స్కూల్ విద్యార్థి కరణం స్నేహిత్ సింహ రజత పతకం సాధించి విజేతగా నిలిచారు. ఈ అబ్బాయి 2023వ సంవత్సరంలో చిన్న వయసులో నీటిలో ఎక్కువ సమయం తేలియాడే చిన్నపిల్లవాడిగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును కైవసం చేసుకున్నాడు. విజేతను భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ విద్యార్థిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న విద్యార్థి యొక్క తల్లిదండ్రు లను అభినందించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల రాయల సీమ జోన్ జెడ్ఈవో అనిల్ కుమార్, అనంతపురం జిల్లా జోన్ జెడ్ఈ ఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం, పీఈటీలు, పాఠశాల సిబ్బంది విజేతకు మొమెంటో, మెడల్ అందజేసి అభినందించారు.

## పేద కుటుంబానికి సాయం



**అనంతపురం, అక్టోబర్ 29 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం వారి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ నిర్మలమురళి సాయం అందించారు. అనంతపురంలోని ఆదర్శనగర్‌లో నివసిస్తున్న సరోజమ్మ, నాగేంద్ర దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు యశ్వంత్ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదు, నరాల బలహీనత వల్ల రెండు కాళ్ల పనిచేయవు నడవలేడు సొంతంగా తన పనులు తాను ఏమి చేసుకోలేరు. వారి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా ఉన్నాయి. రోజు కూలి పని చేసుకుని జీవిస్తున్నారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ.. మన ట్రస్టును ఆశ్రయించడం ద్వారా మన ట్రస్ట్ సభ్యులు మా తమ్ముడు ఆర్.శ్రీనివాసులు వారి సతీమణి శ్రీలక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా ఈ కార్యక్రమంకు డీజీఎం హుబ్లీ ఎయిర్‌పోర్ట్ ఆర్.శ్రీనివాస్ రెండు నెలలకు సరిపడా 36 నిత్యవసర వస్తువులు ఇవ్వడానికి సహకరించా రన్నారు. నేను అన్ని చోట్లకి వెళ్లలేను అందరికీ సహాయం చేయలేను, వీలున్న ప్రతి ఒక్కరూ సాటివారికి సహాయం చేయాలని కోరారు. అవసరంలో ఉన్న వారికి సహాయం చేయండి.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి.. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టండి. ఇదే నా విన్నపం.. ఈ కార్యక్ర‍మంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.